ఆయన మీద ఆధారపడి ఉంది మరి!

ముసలాయన వాచీ చూసుకుని "అమ్మాయిని రప్పించండి" అని కంగారు పెట్టాడు. వచ్చిన ఆడంగులు పెళ్ళి కుమార్తెని వెంటబెట్టుకుని రాగా నమస్కరించి సోఫాలో కూర్చుంది. ఆ స్త్రీలూ ఆసీనులయ్యారు.

ముసలోడు ఎగాదిగా చూసి పేరు చదువు అడిగి తృప్తిపడ్డాడు. పిల్ల అందానికి అబ్బాయి నోరు పెగల్లేదు. కాబోయే అత్త మామలు బంగారు బొమ్మని మురిసిపోయారు. ఆడపడుచులు అణకువ కానందించారు. ఇదంతా గమనించిన కొండయ్య మొహంలో ఆనందం తొంగిచూసింది. వెంకటాద్రి కూడా లోపలికి వచ్చి కూర్చున్నాడు.

కొండయ్య ఆశించినట్టు పెళ్ళి చూపులు తంతు సవ్యంగా త్వరగా పూర్తయింది. "అయ్యా! మా కొంపకి చుట్టపోడు వచ్చుంటాడు. సెలవు ఇప్పించండి" కొండయ్య అన్నాడు.

"ఎవరు?" వెంకటాద్రి.


"బామ్మర్దండి" అని కొండయ్య అన్నాడో లేదో వెంకటాద్రి ఉలిక్కిపడి "వెళ్ళెళ్ళు" అన్నాడు.

"అయ్యగారికి దగ్గిర బంధువు లేకున్నా ఆ బంధం ఎరిగిన మనిషి గనుక అడగ్గానే ఎళ్ళమన్నారు" అని తెగ మెచ్చేసుకుని బయలుదేరిన కొండయ్య దారిలో కూర కోసం సాయిబు కొట్టు దగ్గిర ఆగాడు.

కొండయ్య వచ్చి ఇంటి గడప దగ్గర నిలబడి చూడసాగాడు.

అన్నవరం ఇప్పుడే వచ్చినట్టున్నాడు. కాళ్ళ తడి ఆరలేదింకా. ముహూర్తం సమయాని కొచ్చినట్టు కరెక్టు టైంకి వచ్చాను. రాకపోతే సింహాచలం సణిగేది. ఆ బాధ తప్పింది. గడప దాటి మళ్ళీ నిలబడిపోయి ముచ్చటగా చూస్తున్నాడు.

తెల్ల దుప్పటి పరిచిన మంచంపైన అన్నవరం కూర్చుని ఉంటే కొండయ్య పిల్లలు మంచం చుట్టూ నిలబడి వేళాకోళం పట్టిస్తున్నారు. అన్నవరం చెబుతున్న పుట్టింటి సంగతులన్నీ ఒళ్ళంతా చెవులు చేసుకుని ఆబగా ఆలకిస్తున్న




సంబంధం దాదాపు స్థిరపడినట్టే అని భావించాడు. అయినా ముసలాయన భయం వీడలేదు.

ఏం అనుమానం వచ్చిందో గాని వెంకటాద్రిని అమ్మాయిని ముసలాయన మార్చి మార్చి చూసి నొసలు ముడేసుకున్నాడు. అప్పుడు కొండయ్య కాస్త జంకేడు. దానికి తగ్గట్టు తాయారమ్మని మరీ రప్పించి తీక్షణంగా చూసి నొసలు బాగా చిట్లించాడు. దాన్ని కొండయ్యలోని భయం జంకు చాదస్తంగా కొట్టి పారేశాయి. కాని ఏ పుట్టలో ఏ పాము ఉంటుందో అన్నట్టు మానవ హృదయాలు మర్మగృహాలు!

పెళ్ళికూతురు లోపలికి వెళ్ళాక 'వెళ్ళగానే ఏ సంగతీ ఉత్తరం రాస్తాను" అని చెప్పి మగపెళ్ళివారు కారెక్కి వెళ్ళిపోయారు. సాగనంపడానికి కారు దాకా వెళ్ళిన వెంకటాద్రి

"పెళ్ళిచూపులు బాగా జరిగాయా?"

లేత మాంసం సాయిబు కొడ్తున్నాడా లేదా అన్న రందిలో ఉన్న కొండయ్య అప్రయత్నంగా తలూపి ఎవరా? అని చూశాడు. తన తలూపుడు సమాధానానికే పరమానందంగా వెళ్ళే వ్యక్తి కొండయ్య కళ్ళకి వింతగా తోచి "ఈ మనిషి అరగంట క్రితం అయ్యగారితో మాట్లాడాడు. ఇప్పుడే మా పెళ్ళి చూపులు ఆరా అడిగాడు. అంటే ఆఫీసరు గారితో ఈయనగారికి ఏదో ముఖ్యమైన పని ఉండి ఉంటుంది. లేకుంటే పని గట్టుకుని దగ్గిర బంధువు అడిగినట్టు ఎందుకడుగుతాడు. ఈయన్ని చూడ్డం ఇది రెండోసారి కాని రోజూ చూసినట్టుంది. ఏంటో సిత్రం" అనుకున్న కొండయ్య డబ్బిచ్చి కూర పొట్లంతో కదిలేడు.

సింహాచలం మధ్య మధ్య "ఏంటర్రా ఎక్కిరింతలు మీ కంటే పెద్దోడ్ని పట్టుకుని" అని పిల్లకాయల్ని అదలిస్తోంది. ఆ అప్పాతమ్ముళ్ళకి ఒకరికొకరు కనిపిస్తున్నారు తప్ప పిల్లలు, వాళ్ళ గోల వినబడ్డం లేదు. కనబడ్డం లేదు. ఇంచుమించు పిల్లలూ అదే తన్మయత్వంతో ఉన్నారు. కనుకే కొండయ్య రాకనెవరూ గమనించలేదు.

ఆప్యాయతానురాగాలు తోడబుట్టినోళ్ళ మధ్య నిరంతరం ప్రవహించే జీవనదులు. అందుకే ఆ ప్రవాహానికి అంతరాయం కలిగించకుండా కొండయ్య మురిపెంగా వీక్షిస్తున్నాడు.

ఎప్పటికో భర్తను ముందు గాంచిన సింహాచలం కొండయ్య చేతిలోని కూర పొట్లం తీసుకుని "ఒరే అన్నారం! మీ బావయ్యతో



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 132వ జయంతి సందర్భంగా చెన్నైయ్‌లోని 'మదరాసు తెలుగు అభ్యుదయ సమాజం' వారి ఆధ్వర్యంలో జరిగిన సభలో విగ్రహాన్ని పూమాలలతో అలంకరించిన ముఖ్య అతిథి కాసల నాగభూషణం, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పేరిశెట్ల భాస్కరుడు, 'జనని' ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య తదితరులని చిత్రంలో చూడవచ్చు.

ఊసులాడుతుండు. చణంతో ఏడి ఏడి కూరతో ఇద్దరికీ వడ్డిత్తాను" పొంగిపోర్లే ప్రేమతో చెప్పి పొయ్యి వద్దకి వెళ్ళింది.

పిల్లలు ఇంటి గుమ్మంలో ఆటలు మొదలుపెట్టారు.

"రా బావా! కూర్చో..." అన్నవరం లేచి నిలబడి గౌరవించాడు. తదుపరి కొండయ్య కూర్చుని తన సరసన అన్నవరంని కూర్చోబెట్టుకుని క్షేమ సమాచారాలు, ఊరి సంగతులు అడిగి తెలుసుకున్నాడు పెద్దరికంతో! అన్నవరం కూడా భక్తిపూర్వకంగా చెప్పుకొచ్చాడు. అదయ్యేక యిద్దరి మధ్య బావ బామ్మర్దుల వేళాకోళం మొదలైంది. ఇద్దరికిద్దరు దెప్పుకున్నారు. చమత్కరించుకున్నారు. ఆ పైన పగలబడి నవ్వుకున్నారు. అందుకు సింహాచలం మనస్సు ఆనంద డోళికల్లో ఊగింది.

"అప్పా! బావతో నా తాహతు మరిచిపోయి వాగేశాను. ఆయన ముందు నేనెంత? మట్టి మనిషిని" అని అన్నవరం వేళాకోళంగా అన్నా కొండయ్య సహించలేక పోయాడు.

"ఒరే బామ్మర్ది! ఇప్పుడంటే అన్నావుగాని ఇంకెప్పుడూ సరదాక్కూడా అలాంటి 'ఓటి' 'పాచి' మాటలు వాగొద్దు. ఎక్కువ తక్కువ ఆస్తి అంతస్తు హోదా పలుకుబడి బంధువుల్లో ఎంచకూడదు. వాడెలాంటి వాడైనా చుట్టపోడా కాదా అని ఆలోచించాలి. చుట్టమైతే దగ్గరైనా దూరమైనా సరే ప్రేమాభిమానాలతో చుట్టేసుకోవాలి నిండు మనస్సుతో! అంతేకాని గొప్ప బీద అడ్డుగోడలు కట్టి బంధుత్వాల్ని చెరబట్టిన ఎదవల్ని ఎవరూ పన్నెత్తి పలకరించరు. కన్నెత్తి చూడరు. ఆళ్ళకెంతుంటేం గాక! ప్రసవం అప్పుడు, పాడె ఎత్తేటప్పుడు నా అన్నవాళ్ళు నలుగురు బంధువుల్లేని జీవితం ఒక జీవితమేనా? పాడి పంట సిరిసంపదలుంటే చాలు మాకెవ్వరూ అక్కర్లేదనే వాళ్ళసలు మనుష్యులు కాదు దయ్యాలు, వాళ్ళు తమ బీద బంధువులిని తమ చుట్టాలని చెప్పుకోవటానికి నామోషి పడిపోతారు. ఆ బాధ పడలేక ఆళ్ళసలు మాకు తెలీదు. గొప్ప కోసం మమ్మల్ని బంధువులని చెప్పుకుంటారు. అది ముందే గోడ కట్టుకుంటారు. అలాంటోళ్ళు మనుష్యులట్రా బామ్మర్ది? భూతాలు, ఆటికైనా బంధుప్రీతి గట్రా ఉంటాయి. కాబట్టి బామ్మర్దోడా! మనం బావ బామ్మర్దులం. ఈ బంధం అనుబంధం నువ్వు నేను బ్రతికున్నంత కాలం చిరంజీవిగా ఉండిపోవాలి. అలా ఉంటే మన పేద కొంపల్లో రోజూ పండగే! అర్థమైందా నా మాట. లే. మీ అప్ప వడ్డించేసింది" కొండయ్య అన్నవరంని అన్నం పళ్ళెం ముందు కూర్చోబెట్టాడు. తను కూర్చుంటూ.

ఆటలాడి లోపలికి వచ్చిన పిల్లలు కూడా అన్నాలకి కూర్చున్నారు. సింహాచలం చకచకా భోజనం పెట్టింది. అందరూ తింటున్నారు. సింహాచలం కొసరి కొసరి వడ్డించింది. భోజనం మధ్య కొండయ్య సరదాగా ఉడికిస్తుంటే పిల్లల నవ్వుల పందిరిలో అన్నవరం తినలేక తిన్నాడు. ఆనాడా ఇంట ఆపేక్ష తిష్టవేసింది.

మూడోనాడు బామ్మర్దిని కొండయ్య పదిలంగా బస్సెక్కించాడు. సింహాచలం తోడబుట్టినోడు వెడుతుంటే కళ్ళొత్తుకుంది పుట్టింటి మమకారంతో.


* * *

వారం తర్వాత అన్నవరం నుండి అందిన పోస్టుకార్డు చదువుతుంటే కొండయ్యకి పెళ్ళిచూపులు ముసలోడు గుర్తుకొచ్చాడు. ఏ సంగతి ఉత్తరం రాస్తానన్నాడా రోజు. రాశాడో లేదో? రాస్తే ఏం రాశాడో? ఈ మధ్య కొండయ్య ఆఫీసు తనిఖీ వల్ల వెంకటాద్రి ఇంటికి వెళ్ళడం పడలేదు. వెంకటాద్రినీ అడగలేదు ఆఫీసులో బాగోదని. ఈ పూట తెలుసుకు తీరాలని బయలుదేరి వెంకటాద్రి ఇంటికి వచ్చాడు. వీధి గేటు తీసి ఉంది. దాటి వెళ్ళి చూశాడు. హాలు తలుపులు దగ్గరికి వేసి ఉన్నాయి. వెంకటాద్రి కేంపులో ఉన్నాడు.

కొండయ్య ఆత్రంగా తలుపు తట్టి పిలవబోయి ఆగిపోయి చెవులప్పగించాడు. "... మీ అమ్మాయి మాకు బాగా నచ్చింది. కానీ మీ దంపతులు మాత్రం మాకెవ్వరికీ నచ్చలేదు. బల్లగుద్ది చెప్పాలంటే మీపై మా ఇంటిల్లిపాదికీ తీరని అసహ్యం ఏర్పడింది. పెళ్ళి కూతుర్ని చూసే ముందు మన మధ్య దొర్లిన మాటల్లో మీ ఇద్దరికి తోడబుట్టిన వాళ్ళసలు లేనట్లుగా చెప్పుకొచ్చా- అందుకే పెళ్ళి చూపులకెవరూ రాలేదను కున్నాము. తర్వాత మీ పాపని గాంచేక అమ్మాయిలో మీ భార్యా భర్తల పోలికలు కనిపించలేదు. అలాగని నేను మిమ్మల్ని అపార్థం చేసుకోలేదు. సహజంగా పిల్లల్లో మేనమామల పోలికలుంటాయి. మీరన్నదాన్ని బట్టి నీకు బావ మరుదులు అంటే నీ పెళ్ళానికి అన్నదమ్ముల్లేరు. కాని, అక్కడే నాలో అనుమానం పొడసూపి మీలో ఏదో తిరకాసుందని భావించాను. తిరిగి వచ్చాక మీ గురించి లోతుగా వాకబు చేయించాను. అప్పుడు మీ బండారం బైట పడింది. నీకు మాత్రం తోడబుట్టిన వారు లేరు. నీ పెళ్ళానికి మాత్రం ఒకే ఒక అన్నగారున్నారు. అతడు బీద ముండా వాడు. అలాంటి లేనివాళ్ళు చాలా మంది మీ ఇద్దరికీ దూరపు చుట్టాలున్నారు. ముఖ్యంగా నీకు పేదరికం కంటగింపు. ఆమడదూరంలో ఉంటావు. నీకు పెళ్ళయ్యాక నీ అర్ధాంగిని ముమ్మూర్తులా నీలాగే మలుచుకున్నావు. దాని వల్ల ఆమెలోని బంధుత్వ చెలమ ఎండిపోయింది. నిన్ను మించింది. తోడబుట్టిన వాణ్ణి కూడా తీసి పక్కనబెట్టేసింది. అతడెవరో తానెవరో అయింది. ఇప్పుడతడి పేరు విన్నా చూసినా గంగవెర్రులెత్తి పోతోంది. నువ్వు నీ పెళ్ళానికి మొగుడివి కాదు. ఒక ఛండాలమైన గురువువి! ఉద్యోగ హోదా, సంపద బరువుతో మీ కళ్ళకి మాయపొరలు కమ్మేసి కావాలని బంధువులందర్నీ వెలివేసుకున్నారు. ఒక విధంగా తెగతెంపులు చేసేసుకున్నారు. కాని బంధుత్వాలు తెంచుకున్నా తెగవు. అందుకే నీ బావమరిది సత్యమూర్తి పెళ్లి చూపులకి ముందు ఒక ముఖ్య విషయం చెప్పేందుకు చాలా ఏళ్ళ తర్వాత నీ గడప దాటి లోపలికి వచ్చాడు. రక్తసంబంధం వాసన పసిగట్టి నీ పెళ్ళాం పెరట్లోకి పోయింది. నీకేమో తేళ్ళు జెర్రులు, మండ్రగబ్బలు పాకినట్టయి అతడు చెప్పేది వినకుండా 'వెళ్ళెళ్ళు' అని తరిమేసేవు. కాని ఆయన పలుకులు విని ఉంటే షాక్‌తో గిలగిల్లాడే వాడివి. సత్యమూర్తి వచ్చింది నీ గురించే. కాని కాలదన్నుకున్నావు. మీరెంత ఆయన్ని దూరం చేసుకున్నా ఆయన రూపం నీ కూతుర్లో ఉండి ప్రతీక్షణం మిమ్మల్ని కలతపెట్టే ఉంటుంది. శ్రీమంతుడు దరిద్రుడు రోగి కుష్టురోగి కూడా బంధువే! అటువంటి పవిత్ర బంధాన్ని చేతులారా తెంచుకున్న మీ నీచ నికృష్ట బుద్ధి కారణంగా మీ సంబంధాన్ని వదులుకున్నాం. మీకు మీ వంటి ఒంటి కాలు సొంటి కొమ్ము ఏకాకులు అక్కర్లేదని! బంధుత్వాన్ని పట్టుకుని వేలాడే పరువు ప్రతిష్ఠ గల ఇంటి వారమ్మాయి నాక్కావాలి. పది మంది

# (గళ్ల) నుడి కట్టండి! ఆధారాలు:

కూర్పు : గుమ్మా ప్రసాదరావు



## అడ్డం

1. బండిలో వెళ్తూ వుంటే మురుగు కాలవలో పడింది. వెతికి పెడతారా?
3. ఇరుకు వీధి
5. వ్యథ మరోలా
6. మా రాముడే, గారాబం, పెంకి, పట్టు
9. తమ్ముడి మీద వాడు
10. అంగడి
13. గడప అటు నుంచి ఇటు పాము సంబంధమైనది
15. పది. ఒకరి పరిపాలనతో మొదలైన సంవత్సరం చివర నుండి

## నిలువు

2. మారుతము ధ్వని మృగ పక్ష్యాదుల ధ్వని అనుకరించినది
3. సంతతము ఉండే బజారు కాదు, వారానికొక్క రోజే
4. లేదు, మారం అంటే దుమ్ము అయిపోతారు
7. శ్రీకృష్ణుడు ఈ చోరుడు
8. సర్పాకారం గల జడ
11. పలకరాదటే అంటే విద్యాభ్యాసానికి ఉపయోగపడేది ముందర ఉంది
12. ఆ కందకే అతనా కూర తినలేదు
14. ధనము

**పజిల్ చేరవలసిన తేదీ**
**13-9-2003**
**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ........................................

చిరునామా........................................

........................................

........................................

పిన్‌కోడ్ : | | | | | | |

**20-08-2003 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. ఆర్. సంధ్య, గుణదల
2. ముహమ్మద్ షాజి, ఒంగోలు
3. ఎల్. భారతి, రేపల్లె
4. వి. అనూరాధ, మదనపల్లె
5. జి. మనోహరన్, చెన్నయ్

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ద | వ | నం | | పో | రు |
| క | | ల | | బా | గు | |
| వా | స | న | | | | జ |
| తు | | | జం | | త | ల |
| | ఆ | మ | ని | | | తా |
| వి | | ల | | పా | లే | రు |
| క | ల | క | లం | | మి | |

కావాలనుకునే సంబంధం నాకిష్టం. వారికేమీ లేకున్నా గుణం చదువు రూపం చాలనుకుని నీ బావమరిది గారమ్మాయిని ఖాయం చేశాను. నా మనవడి భార్యగా... ఇందుకు ఆశ్చర్య పోతున్నావా? ఏడుస్తున్నావా? రెండోదే చేస్తావు. నీ పెళ్ళాం మరీ ఏడుస్తుంది. ఏడ్వాపి ఇది కూడా చదివి తనివితీరా నువ్వు కాదు ప్రత్యేకంగా నీ శిష్యురాని సిగ్గిల్లమను.

పెళ్ళిళ్ళ పేరయ్య మీ ఇరువురి సంబంధాలు చెప్పగా ముందు నీ ఇంటికి తర్వాత సత్యమూర్తి గృహానికి వెళ్ళి చూడ్డానికి చేసుకున్న నా నిర్ణయాన్ని మీకు తెల్పడం జరిగింది. అప్పుడు నీ గురించి తెల్పిన సత్యమూర్తి 'తన మేన కోడలైన నీ కూతురికి తన కన్నకూతురు పోటీ కాకూడదన్న పెద్ద మనస్సుతో మీతో నేను తూగలేను. పెళ్ళి చూపులకి రావొద్ద'ని కబురు చేశాడు. నేను అంగీకరించలేదు. అందుకు దిగులు పడ్డ సత్యమూర్తి అదంతా చెప్పడానికొస్తే తరిమావు. తన కూతురు బాగు కంటే తన మేనకోడలు సుఖ సంతోషాలు కోరిన సత్యమూర్తి వంటి ఒక ఉత్తమ బంధువుని కోల్పోయిన మీరు అంతర్గతంగా కటిక దరిద్రులు. సత్యమూర్తి సంపన్నుడు. శలవ్".

ముసలోడి సుదీర్ఘ లేఖని తాయారమ్మకి కూతురు చదివి విన్పించగా బైట నుండి ఆసాంతం విన్న కొండయ్య శరీరం జలదరించింది.

"ఎక్కడో చూశాను. చూశాను... ఎక్కడ?" అని తికమకపెట్టిన మనిషిని వెంకటాద్రి తరమడం - అతడే మాంసంకొట్టు దగ్గర పెళ్ళి చూపులు గురించి వాకబు చేసి ఆనందంగా వెళ్ళడం, తాయారమ్మ తులసి కోట దగ్గర చిరాగ్గా ఉండటం గుర్తించిన కొండయ్య, "ఆయన అమ్మగార్కి అన్నగారు. అయ్యగారి బామ్మర్ది. అమ్మాయి గారి మేనమామ. అందుకే ఆయన పోలికలున్న అమ్మాయిగారిని తరచుగా చూసిన కళ్ళకి ఆయన్ని చూసినప్పుడు ఎక్కడో చూశాను చూశాను అనుకున్నాను. అయినా ఇంత ఘోర కలా? నోట్లకట్టతో రక్తసంబంధాన్ని చెరిపేసుకుంటారా? వీళ్ళసలు మనుషులే? ఇలాంటి పరమ దరిద్రులు ఈ భూ ప్రపంచంలో పుట్టరు పెరగరు. ఈళ్ళకంటే నేను నా పిల్లలు నా పెళ్ళాం సింహాచలం వేయి రెట్లు మెరుగు" నిండైన తృప్తితో అటెండరు కొండయ్య స్వగృహానికి తిరుగుముఖం పట్టాడు.

(ఈ మధ్య వెంకటాద్రి మరణించాడు జబ్బుతో. పాపం తాయారమ్మ ఏకాకైపోయింది.

- రచయిత) ❃